మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :93 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 30-08-2024 పేజీలు :4 వెల : 2రూ

# హైడ్రా.. వారికి గట్టి వార్నింగ్

## సీఎం రేవంత్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ నిమిత్తం గత కొన్ని రోజులుగా తెలంగాణ సర్కారు హైడ్రా ద్వారా గట్టి చర్యలు తీసుకుంటోంది. ఇది రాజకీయ రంగు కూడా పులుముకుంది. ఆక్రమణల తొలగింపు పేరుతో మధ్యతరగతి, పేద వర్గాలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే మరో వైపు ఆక్రమణ తొలగింపునకు ప్రశంసలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రాపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గురువారంనాడు ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ లో హైడ్రా పేరు చెప్పి భయపెట్టి.. బెదిరించి కొందరు కిందిస్థాయి అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని వచ్చిన ఫిర్యాదులపై ఆయన స్పందించారు. గతంలో ఇచ్చిన నోటీసులు, రెండు మూడేండ్ల కిందటి ఫిర్యాదులను అడ్డంగా పెట్టుకొని కొన్ని చోట్ల రెవిన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అటువంటి వారిపై చర్యలు తప్పవని ఓ ప్రకటనలో రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇలాంటి వసూళ్లకు పాల్పడే వారిపై ఫోకస్ పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు. కాగా హైడ్రాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారంనాడు ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా,ఓ.ఆర్.ఆర్ పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతో పాటు అన్ని ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తి స్థాయిలో హైడ్రా కు అప్పగించేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్టు తెలిపారు. చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై రాష్ట్ర హై-కోర్టు జారీ చేసిన ఆదేశాలను పరిగణంలోకి తీసుకుంటూ, ప్రభుత్వ స్థలాలు, చెరువులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకై హైడ్రాకు మరిన్ని అధికారాలను, సిబ్బందిని అప్పగించేందుకు చేపట్టాల్సిన చర్యలపై నేడు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంటలీజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండీఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్, అడిషనల్ అడ్వకెట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, ఎసిబి డైరెక్టర్ తరుణ్ జోషి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల తొలగింపుపై ప్రస్తుతం నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీ, పురపాలక శాఖ, పంచాయితీ రాజ్, వాల్టా తదితర విభాగాలు వేర్వేరుగా నోటీసులు జారీ చేస్తున్నారని, దీనివల్ల ఒకరకమైన కన్ప్యూజన్ ఏర్పడుతోందని అభిప్రాయపడ్డారు. దీనిని నివారించటానికి, ఓ.ఆర్.ఆర్.పరిధిలో అన్ని విధాలా ఆక్రమణల తొలగింపు నోటీసులను హైడ్రా ద్వారానే చేపట్టేందుకు విధి విధానాలు ఖరారు చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. జీ.హెచ్,ఎంసీ, ల్యాండ్ ఏంక్రోచ్మెంట్ ఆక్ట్, ల్యాండ్ గ్రాబింగ్ ఆక్ట్, వాల్టా చట్టం, నీటిపారుదల శాఖ చట్టాల ద్వారా జారి చేసే అన్ని రకాల నోటీసులు, తొలగింపులన్నీ పూర్తిగా ఒకే విభాగం హైడ్రా పరిధిలోకి తేనున్నట్టు వివరించారు. హైడ్రాకు కావాల్సిన అదనపు అధికారులు, సిబ్బందిని త్వరలోనే కేటాయించనున్నట్టు తెలిపారు. ఎఫ్.టీ.ఎల్, నాలా ఎంక్రోచ్మెంట్, , ప్రభుత్వ కాళీ స్థలాలు, పార్కుల పరిరక్షణ లను హైడ్రా పరిధిలోకి తేనున్నామని చెప్పారు. గండిపేట, హిమాయత్ సాగర్ చెరువుల పరిరక్షణ కూడా జల మండలి నుండి హైడ్రా పరిధిలోకి తేనున్నామని వెల్లడించారు. హైడ్రా ఆధ్వర్యంలో మొత్తం 72 బృందాలు ఏర్పాటయ్యాయని, వీటిని మరింత బలోపేతం చేయాడానికి కావాల్సిన పోలీస్, సర్వే, నీటిపారుదల శాఖల నుండి అధికారులు, సిబ్బందిని త్వరితగతిన కేటాయించనున్నట్టు సి.ఎస్. తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, రంగారెడ్డి జిలా కలెక్టర్ శశాంక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి కీలక ప్రకటన



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: మహా నగరం హైదరాబాద్‌లో చెరువులను ఆక్రమించి చట్టవిరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పరిణామం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి కీలక ప్రకటన చేశారు. తన ఇల్లు చట్టవిరుద్ధంగా ఉంటే కూల్చివేయాలని అన్నారు.'నాకు టైమ్ ఇస్తే ఇంట్లో సామాను తీసుకుని బయటకి వెళ్తాను. శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఇప్పటివరకు నన్ను ఏ అధికారీ కలవలేదు. నేను 2016-17లో అమర్ సొసైటీలో ఒక నివాసాన్ని కొనుగోలు చేశాను. నివాసానికి కొనుగోలు చేసినప్పుడు ఈ బిల్డింగ్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందన్న సమాచారం నా దగ్గర లేదు. నా ఇల్లు బఫర్ జోన్‌లో ఉందంటూ చట్టం ప్రకారం నోటీసులు ఇచ్చారు. 1995లోనే ఈ లే ఔట్‌కి పర్మిషన్ వచ్చింది. బీఆర్ఎస్ వాళ్లు నా ఇంటిని పట్టుకొని రాజకీయం చేస్తున్నారు. గత పదేళ్లలో ఎన్నో అక్రమాలు చేశారు" అని తిరుపతి రెడ్డి పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు సీరియస్



**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం ఓటుకు నోటు కేసు విచారణ సందర్భంగా.. కవిత బెయిల్ తీర్పుపై రేవంత్ చేసిన వ్యాఖ్యలను ధర్మాసనం ప్రస్తావించింది. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం కుదరడం వల్లే, కవితకు బెయిల్ వచ్చిందని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. దీన్ని సుప్రీంకోర్టు సీరియస్‌గా తీసుకున్నది.సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి ఇలాగే మాట్లాడుతాడా అని కోర్టు ప్రశ్నించింది. జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని సుప్రీం బెంచ్.. సీఎం రేవంత్ తీరును తప్పుబట్టింది. సీఎం చేసిన వ్యాఖ్యలు.. ప్రజల మెదళ్లలో అనుమానాలకు తావిస్తుందని ధర్మాసనం పేర్కొన్నది. తమ ఆదేశాలపై విమర్శలు వచ్చినా తామేమీ బాధపడమని, కానీ తాము తమ అంతరాత్మ ప్రకారమే విధులను నిర్వర్తిస్తుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి బాధ్యతగా ఉండాలి కదా..? ఇలా ఎలా మాట్లాడుతారు..? కోర్టులను రాజకీయాల్లోకి లాగడం ఏంటి..? రాజకీయ నాయకులను సంప్రదించి మేము ఆదేశాలు ఇస్తామా..? మేము ఎవరి వ్యాఖ్యలు పట్టించుకోం. మేము మా విధి నిర్వహిస్తాం. మేము ప్రమాణ పూర్వకంగా పని చేస్తాం. మేము ఎవరి పనుల్లో జోక్యం చేసుకోం. సర్వోన్నత న్యాయస్థానం అంటే గౌరవం లేదా..? వ్యవస్థల పట్ల గౌరవం ఉండాలి. ఇలాంటి ప్రవర్తన ఉంటే ఓటుకు నోటు విచారణ రాష్ట్రం బయటే నిర్వహిద్దాం.. అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం తీవ్రంగా వ్యాఖ్యానించింది.


# 2,280 జూనియర్ లెక్చరర్ ఉద్యోగాల భర్తీకి సర్కార్ గ్రీన్ సిగ్నల్..




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, ఆగస్టు 29: తెలంగాణ రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో 2,280 తాత్కాలిక ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కాంట్రాక్టు, పార్ట్ టైం, అతిథి అధ్యాపకుల భర్తీకి అనుమతిస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి త్వరలో నియామక నోటిఫికేషన్ విడుదల చేయనుంది. కాగా ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1392 జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మల్టీజోన్ 1లో 724 పోస్టులు, మల్టీజోన్ 2లో 668 పోస్టులను భర్తీ చేశారు. మొత్తం 16 సబ్జెక్టులకు గానూ 11 రోజుల పాటు ఈ పరీక్షలు జరిపి, నియామక ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ పోస్టులతోపాటు తెలంగాణ సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీల్లో మొత్తం 793 డిగ్రీ లెక్చరర్ పోస్టుల భర్తీ ప్రక్రియ కూడా పూర్తి చేసింది. గానూ ఈ పరీక్ష నిర్వహించింది. ఇక సంక్షేమ గురుకులాల్లో 1924 జూనియర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేసింది. ఇక ప్రస్తుతం రాష్ట్రంలో డీఎస్సీ పరీక్షలు రాసిన అభ్యర్థులు.. వాటి ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. సెప్టెంబర్ 2 నాటికి డీఎస్సీ తుది ఆన్సర్ కీ వెలువడించి, ఆ తర్వాత వెనువెంటనే ఫలితాలు కూడా ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తుంది.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక వర్సిటీలో డిగ్రీ మొదటి సంవత్సర ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా వరలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు

2లో

# రంగం సిద్ధం!



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: భాగ్యనగరం హైదరాబాద్‌లో చెరువులు, నాళాలను ఆక్రమించి ఇళ్లు, భవనాలు నిర్మించిన వారిని హైడ్రా హడలెత్తిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పటివరకు అక్రమాలకు పాల్పడినవారిపై దృష్టించిన హైడ్రా.. చెరువుల్లో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఈ మేరకు హైడ్రా రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. సైబరాబాద్ పరిధిలో ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా కమిషనర్ రంగనాథ్ సిఫారసు చేశారు.దీంతో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్ల నిర్మాణానిని అనుమతి ఇచ్చిన అధికారులపై కేసులు నమోదు కానున్నాయి. జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లతో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులపై కేసులు పెట్టనున్నారు.

# రంగనాథ్ ఐపీఎస్ ఆఫీసరా, రాజకీయ నాయకుడా?..



**నమస్తే హైదరాబాద్ :** దుర్గం చెరువు పరిధిలో స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఇంటికి నోటీసులు ఇచ్చింది హైడ్రా. అయితే అదే హైడ్రాకు

2లో

# 2,280 జూనియర్ లెక్చరర్ ఉద్యోగాల భర్తీకి సర్కార్ గ్రీన్ సిగ్నల్..

కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ పరీక్షల ఫలితాలు విడుదల
తెలంగాణలోని కాకతీయ విశ్వవిద్యాలయం జులైలో నిర్వహించిన డిగ్రీ రెండో, నాలుగో సెమిస్టర్ల పరీక్షల ఫలితాలను రిజిస్ట్రార్ మల్లారెడ్డి విడుదల చేశారు. రెండో సెమిస్టర్‌లో 28 శాతం, నాలుగో సెమిస్టర్‌లో 36 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్లో చూడొచ్చని పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారిణి తిరుమలదేవి వెల్లడించారు.

# రంగనాథ్ ఐపీఎస్ ఆఫీసరా, రాజకీయ నాయకుడా?..

ఇటు బీఆర్ఎస్, అటు ఎంఐఎం, మరోవైపు బీజేపీ వేస్తున్న ప్రశ్నలకు కమిషనర్ రంగనాథ్ ఏం సమాధానం చెబుతారా అనే పరిస్థితిని తీసుకొచ్చింది. ఇక హైడ్రా విషయంలో బీజేపీ యాజ్‌యూజ్‌వల్ పార్టీ మార్క్ చూపించింది. హైడ్రా పేరుతో కేవలం హిందువుల ఆస్తులనే కూల్చుతున్నారు అంటూ భారతీయ జనతా పార్టీ శాసనసభ పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ముస్లింల ఆస్తుల జోలికి వెళ్లే దమ్ము లేదా, ఎవరు ఆపుతున్నారంటూ మహేశ్వర్‌రెడ్డి హైడ్రా తీరుపై మండిపడ్డారు. రంగనాథ్ ఐపీఎస్ ఆఫీసరా, రాజకీయ నాయకుడా? ఆసక్తి ఉంటే ఖాకీ వదలి, ఖద్దర్ వేసుకోవాలంటూ హితవు పలికారు మహేశ్వర్ రెడ్డి. రంగనాథ్‌కి పనితక్కువ.. పబ్లిసిటీ ఎక్కువ. హైడ్రా పేరుతో వసూళ్లు నిజమా, అబద్ధమా? అంటూ మహేశ్వర్ రెడ్డి ప్రశ్నల వర్షం సంధించారు.సల్కం చెరువులో ఓవైసీ నిర్మాణాలకు ఉన్న కండీషన్లు, పల్ల రాజేశ్వర్ రెడ్డి, మర్రి రాజేశ్వర్ రెడ్డికి వర్తించవా..? అంటూ ఎదురుదాడికి దిగారు మహేశ్వర్ రెడ్డి. ఓవైసీకి ఆరు నెలలు సమయం ఇస్తున్నప్పుడు, మిగితా వారికి ఎందుకు సమయం ఇవ్వలేదన్నారు. ఎన్ కన్వెన్షన్ కు ఎందుకు సమయం ఇవ్వలేదన్న ఆయన.. ఓల్డ్ సిటీలోకి వెళ్లే దమ్ము ధైర్యం ప్రభుత్వానికి లేదా..? అని ప్రశ్నించారు. కేవలం కొందరిని మాత్రమే టార్గెట్ చేసి నిర్మాణాలను కూల్చేస్తున్నారన్న అనుమానం కలుగుతుందన్నారు. కాంగ్రెస్ సర్కారు స్టీరింగ్ ఓవైసీ చేతిలో ఉందన్న మహేశ్వర్ రెడ్డి. వంద శాతం చెరువు కబ్జా అయితే ముట్టుకోమని రంగనాథ్ చెబుతున్నారన్నారు. కాగా, తీవ్రవాదులను, టెర్రరిస్టులతో పోరాడిన పోలీస్ అధికారులకు లేని సెక్యూరిటీ, రంగనాథ్ కు ఎందుకు..? అని ప్రశ్నించారు మహేశ్వర్ రెడ్డి. ఒక వర్గాన్ని మాత్రమే టార్గెట్ చేస్తూ ఆస్తులను ధ్వంసం చేయడం మంచికాదన్నారు.

# టెలి సినిమా పోస్టర్ను ఆవిష్కరించిన ఎర్రబెల్లిశరత్ చంద్ర ప్రసాద్



నమస్తే హైదరాబాద్ /ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ లో టెలి సినిమా పరివర్తన పోస్టర్ ను ఆవిష్కరించిన ధర్మసాగర్ మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ చంద్ర ప్రసాద్ సినీ నటుడు నిర్మాత సామ్రాట్ విక్రమ్ సినీ దర్శకుడు ఎమ్మెస్ వాసు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సినీ నిర్మాత సామ్రాట్ విక్రం మాట్లాడుతూ షూటింగ్ అతి త్వరలో ప్రారంభం కానుంది ఒక మంచి కథతో సమాజానికి ఒక మంచి సందేశం ఈ టెలి ఫిల్మ్ ఇస్తుందని కొన్ని కీలకమైన సన్నివేశాలు ధర్మసాగర్ లో చిత్రికిస్తున్నాము అని ఈ టెలి సినిమా ఎస్ ఎస్ కే ప్రొడక్షన్ అధినేత నటుడు సామ్రాట్ విక్రమ్ తెలిపారు మరియు ఈ కార్యక్రమం లో దర్శకుడు ఎమ్మెస్ వాసు సింగర్ తిలక్ మాజీ సర్పంచ్ శరత్ చంద్ర ప్రసాద్ రాయుళ్ల సాంబరాజు గుండె జగదీష్ బాబు ఎండి ముజీద్ తదితరులు పాల్గొన్నారు

# కృష్ణవేణి లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



కాజీపేట, ఆగస్ట్ 29 (నమస్తే హైదరాబాద్) కృష్ణవేణి ప్రతిభ పాఠశాల లో గురువారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాషా దినోత్సవం విశేషత గురించి ఉపాధ్యాయ బృందం వివరించారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ శిరీష ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు భాషా దినోత్సవం ప్రాముఖ్యతను గురించి ప్రసంగించి వారితో పొడుపు కథలు, నానుడులు అన్నింటిని విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# నిర్మాణ రంగంలోకి ఎంఎస్ఎన్ గ్రూపు





నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : నిర్మాణరంగంలో తమకంటూ ప్రత్యేకతను చాటుతూ.. వినియోగదారులకు నాణ్యత ప్రమాణాలతో సకల సౌకర్యవంతమైన గృహాలను అందించేందుకు ఎంఎస్ఎన్ రియాలిటీ పేరుతో రియల్ ఎస్టేట్ రంగంలో సేవలను ప్రారంభిస్తున్నట్లు ఎంఎస్ఎన్ గ్రూపు ఫౌండర్, చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం సత్యనారాయణరెడ్డి ఉన్నారు. గురువారం హైటెక్ సిటీలోని ఓ హోటల్లో నిర్వహించిన ఎంఎస్ఎన్ రియాలిటీ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మాస్యూటికల్ రంగంలో ఎంతో కాలంగా సుదీర్ఘ సేవలనందిస్తున్న ఎంఎస్ఎన్ గ్రూపు రియల్ ఎస్టేట్ రంగంలోనూ ప్రత్యేక ముద్రను వేసేలా సేవలను ప్రారంభిస్తున్నామన్నారు. నియోపోలీసు, మంచిరేవుల, పటాన్చెరువు, ఇస్నాపూర్ ప్రముఖ ప్రాంతాల్లో తమ నిర్మాణాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు, రెసిడెన్షియల్, కమర్షియల్ నిర్మాణాలను వినియోగదారులకు అందించేందుకు సన్నాహాలు కొనసాగుతున్నాయన్నారు. రెండు నెలల్లో ప్రభుత్వ అనుమతులతో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న నియోపోలీసు ప్రాంతంలో తమ మొదటి ప్రాజెక్టను ప్రారంభించనున్నట్లు తెలిపారు. వినియోగదారుల అంచనాలకు తగ్గట్టుగా, తమకంటూ ప్రత్యేకతను సొంతం చేసుకునేలా నిర్మాణాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎన్ గ్రూపు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం మత్తులో పోలీసు లపై దురుసుగా ప్రవర్తించిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ): రాచకొండ కమిషనరేట్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బోడుప్పల్ హేమా నగర్ రోడ్ నెంబర్ 10 లో తేదీ 29.08.2024 రాత్రి అందాజ సమయం 12 30 నిమిషాలకు పెట్రోల్ కారులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది రోడ్డుమీద మద్యం సేవిస్తున్న నలుగురు వ్యక్తులను అక్కడి నుండి ఇంటికి వెళ్ళమని కోరగా ఆ నలుగురు వ్యక్తులు పోలీసు విధులకు ఆటంకం కలిగించి దురుసుగా ప్రవర్తించినందుకు గాను వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి %జతీ.అఞీ:1033/24 ఖ/వావషి 132,121(1),118(1) తీ/ఞ 3(5) దీదీూ ,వావషి 3 శీట ౯ాఱూ ఖషి% , నలుగురు వ్యక్తులు వారిని అదుపులోకి తీసుకొని

వారి పేరు వివరాలు::

1బిట్టు కుమార్ యాదవ్, వయసు::24సంవత్సరాలు, వృత్తి: లేబర్,2రాజు కుమార్,వయసు,22సంవత్సరాలు వృత్తి :లేబర్,

3విక్రమ్యాదవ్,వయస్సు:22సంవత్సరాలు వృత్తి లేబర్,4 చందన్ కుమార్,వయసు: 25 సంవత్సరాలువృత్తి: లేబర్,పై నలుగురు వ్యక్తులు హేమ నగర్ లోని కిరాయికి నివాసం ఉంటున్నారు వారి సొంత గ్రామం బీహార్ రాష్ట్రం.

నలుగురిని అరెస్టు చేసి చట్ట ప్రకారం రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మేడిపల్లి యువతను హెచ్చరిస్తూ మద్యం మత్తులో పోలీసు విధులకు ఆటంకం కలిగించిన దురుసుగా ప్రవర్తించిన చట్ట ప్రకారం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.


# టి యూ డబ్ల్యూ జే (హెచ్ 143) సభ్యత్వ నమోదు

కాజీపేట, ఆగస్ట్ 29 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 సభ్యత్వ నమోదు కార్యక్రమంను కాజీపేట మీడియా పాయింట్ లో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ అధ్యక్ష కార్యదర్శులు బత్తిని రాజేందర్ గౌడ్, కట్కూరి రవికుమార్ లు సభ్యత్వ నమోదు రసీదులు పాత్రికేయులకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాత్రికేయులంతా సభ్యత్వ నమోదు స్వీకరించి యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో చిన్న మధ్య తరహా పత్రికల సంఘం ఉమ్మడి జిల్లా కోశాధికారి బుర్ర శ్రీనివాస్ గౌడ్, స్థానిక పాత్రికేయులు మట్టెడ సదానందం, వెంకట్, రంజిత్, శ్యాం కుమార్, శ్రీహరి, బుర్ర స్వప్న, సదానందం, సుకుమార్, శ్రీనివాస్, షాకీర్, సుదర్శన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.





# సుమిత్రానగర్ పెట్రోల్ బంక్ ప్రక్కన భారీ అక్రమ నిర్మాణం..!



కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్): కూకట్ పల్లి సర్కిల్ వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని సుమిత్రానగర్ పెట్రోల్ బంక్ ను అనుకుని భారీ అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. ఈ అక్ర మ కట్టడానికి అధికారులు, నిర్మాణదారుల మధ్య భారీ సయోధ్య కుదిరినట్లు సమాచారం. ఈ భారీ కట్టడానికి సెల్లార్ తీసి సెట్ బ్యాక్ లు లేకుండా నిర్మిస్తున్న విషయంపై ఇప్పటికే స్థానికులు ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు .ఈ నిర్మాణానికి ముందు నుంచి సుమిత్రానగర్ కాలనీ లోపలికి వెళ్లడానికి రోడ్డు అడ్డుగా ఉండటంతోపాటు కమర్షియల్ భవనం నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ జాం సమస్యలు ఏర్పడుతాయని స్థానికులు ఆరోపిస్తున్నారు పట్టించుకోకుండా అధికారులు భారీగా ముడుపులు పుచ్చుకొని కమర్షియల్ పర్మిషన్ ఇచ్చారని దుమారం రేపుతోంది. పర్మిషన్ ఇచ్చే సమయంలోనే ముందు వైపు సెట్ బ్యాక్ లు దాదాపు 12 మీటర్లు పాటించాలని పర్మిషన్ కాపీలో క్లియర్ గా పేర్కొన్నప్పటికీ సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణంచేయడం అనేక అవినీతి ఆరోపణలకు ఊతమిస్తోంది. నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ భవన నిర్మాణ పర్మిషన్ కాపీని పరిశీలిస్తే అవినీతి బాగోతం బయటపడుతుంది. సెల్లారుతో కలిపి కమర్షియల్ నిర్మాణం చేసే అక్రమ నిర్మాణానికి అధికారులు అందిస్తున్న చేయూత సర్వత్ర అనుమానాలకు తావిస్తోంది. కూకట్ పల్లి ఉప కమిషనర్, ఏ.సి.పి తక్షణమే స్పందించి పర్మిషన్ రిజెక్ట్ చేసి వాస్తవ సెట్ బ్యాక్ పాటించి నిర్మాణం చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నోటీసుల పేరిట గృహప్రవేశం జరిగేవరకు వేచి చూడకుండా తక్షణం చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# పాత పెన్షన్ అమలు చేయాలి అని ప్రభుత్వం కు లేఖ

ఎమ్మెల్యేకు టిఎస్సిపిఎస్ఈయూ ఉద్యోగుల వినతి



హనుమకొండ, ఆగస్టు 29 (నమస్తే హైదరాబాద్) కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు ప్రకటన చేయాలని వినతి పత్రాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి టిఎస్సిపిఎస్ఈయూ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కందుల జీవన్ కుమార్ ఆద్వర్యంలో అందచేశారు. ఈ సందర్భంగా కందుల జీవన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత జీవితంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతంకాకుండ ఉద్యోగుల సేవలకు ప్రతిఫలంగా, సామాజిక భద్రత కల్పించేందుకు పెన్షన్ ఇవ్వాల్సిన సామాజిక బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో 2004లో పాత పెన్షన్ స్థానంలో కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తెరపైకి తీసుకువచ్చినప్పటి నుండి తెలంగాణ ప్రాంత ఉద్యోగులు పాత పెన్షన్ విదానాన్నే కొనసాగించాలని, రెండు దశాబ్దాలుగా ఉద్యమిస్తున్న గత ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్ల సాధన దిశగా ఎటువంటి చొరవ చూపకపోవడంతోపాటు మరింత నిర్లక్ష్యధోరణితో వ్యవహరించడంతో అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యోగులు అండగా నిలిచారని అన్నారు. 2004 సెప్టెంబర్ 1 తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారిని సీపీఎస్ విధానం పరిధిలోకి తీసుకువచ్చేలా జీవో ఎంఎస్ నం 653 జారీ చేశారని దానికి కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్రం లో జీవో 28 ద్వారా కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానంలోని వెళ్లడం జరిగిందని తెలిపారు. సిపిఎస్ ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ పొందే అవకాశం లేకపోవడంతో అవసాన దశలో పౌరులకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం తమ సామాజిక బాధ్యతగా ప్రతి పౌరుడికి పెన్షన్ ఇవ్వాలని ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లను పరిగణలోకి తీసుకొని, వారి సమస్యలు పరిష్కరించి, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో సైతం పేర్కొన్నట్లుగా కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు కొరకు, పాత పెన్షన్ పునరుద్ధరణకై అధ్యయనం చేపట్టి, విశ్రాంత ఉద్యోగులకు, సామాజిక భద్రత కల్పించటముతో పాటు, ఆత్మగౌరవంతో జీవించగలిగే పరిస్థితులు నెలకొల్పేందుకు రెండు దశాబ్దాలుగా ఉద్యమిస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల డిమాండ్ అయిన కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం స్థానే పాత పెన్షన్ విధానం అమలు అనుగుణంగా తగు చర్యలు చేపట్టగలరని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డాక్టర్స్ కో ఆర్డినేటర్ డా కె వెంకటస్వామి, రాష్ట్ర సెక్రటరీ అఫ్జల్, డా, శ్రీలత, జిల్ల బాధ్యులు సంగ రవి, సరళ, సదానందం, అక్బర్, ముక్తవరం కృష మొదలగు వారు పాల్గొన్నారు.

# కళాకారులకు పిఆర్సి అమలు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



నమస్తే హైదరాబాద్ (జనగామ జిల్లా): కళాకారులకు పీ ఆర్ సి అమలు పరిచి కళాకారుల కలను సాకారం చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు సాంస్కృతిక మంత్రివర్యులు జూపల్లి కృష్ణ రావు గారికి జనగామ జిల్లా కళాకారులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు బానోత్ గణేష్, గటగళ్ల సంజీవ, జనగామ శంకర్, మూడవత్ సంజీవ్ చౌహన్, కారుపోతుల సోమయ్య, పిన్నటి రత్నం, బీజ్జురి చందు, స్వప్న, మమత, రంజాభి తదితరులు పాల్గొన్నారు

# రైతులందరికీ భేషరతుగా రుణమాఫీ చేయాలి...

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం



నాగారం, నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 29) :రైతులందరికీ బేషరతుగా రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయంలో భాగంగా జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం ఆధ్వర్యంలో గురువారం నాగారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ బ్రహ్మయ్యకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 15 వరకు రుణమాఫీ పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ ఆగస్టు చివరి వరకు 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదని, ముఖ్యమంత్రి,మంత్రుల ప్రకటనలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయని,అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క రైతుకు 2.లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కుటుంబం ఆధారంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారని,ఈ మాటలు కూడా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోలేదని ఆరోపించారు. మూడు విడతలుగా రుణమాఫీ చేస్తామని ఈ మూడో విడతలో కూడా 2 లక్షల పైన ఉన్న వారికి రుణమాఫీ చేయలేదని అన్నారు. బ్యాంకర్లు కూడా రైతుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు బ్యాంకుల ముందు క్యూ లైన్ లో నిలబడాల్సి వస్తుందని అన్నారు.ఈ విధానాలతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, తమకు రుణమాఫీ అవుతుందో లేదో అని ఆందోళన చెందుతున్నారని అన్నారు. వర్షాకాలం పంటలకు కూడా బ్యాంకర్లు రుణాలు ఇవ్వలేదని దీనితో ఖరీఫ్ పంట పెట్టుబడికి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆలోచించి రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని కోరారు. రోజుకో మాట మాట్లాడి రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రెండు లక్షల రుణమాఫీకి కట్టుబడి వెంటనే రైతుల ఖాతాలో వెయ్యాలని, లేని పక్షంలో రైతులను కలుపుకొని పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య,సిపిఎం మండల కార్యదర్శి కడెం కుమార్,మండల కమిటీ సభ్యులు కడెం బిక్షం,ఎల్లమ్మ,మల్లమ్మ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మందుల సామేలు



నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 29) నాగారం మండల కేంద్రం లో గురువారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేలు ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

# నరెడ్కోవెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైడ్రా పై అవగాహనా సదస్సు..




నమస్తే హైదరాబాద్. (శేరిలింగంపల్లి న్యూస్) సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా హైడ్రా చూస్తుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. నరేడ్కో వెస్ట్జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన హైడ్రాపై అవగాహన సదస్సుకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ మట్లాడుతూ చెరువు, నాలాలు, ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు హైడ్రా పని చేస్తుందని, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా హైడ్రా చూస్తుందని అన్నారు.అనంతరం వెస్ట్జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ ప్రేమ కుమార్ మాట్లాడుతూ సామన్య ప్రజలు, బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రంగనాథ్ దృష్టికి తీసుకు వచ్చారు. అదే విధంగా చెరువులు, నలాలు ఆక్రమణలకు గురి కాకుండా హైడ్రా సంస్థ చేస్తున్న పనులకు తమ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. అదే విధంగా బిల్డర్ను ఎదురవుతున్న పలు సమస్యలను రంగనాథ్ దృష్టికి తీసుకు వెళ్లారు.అనంతరం వెస్ట్జోన్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. లక్ష్మీనారయణ కబ్జాల నుంచి ప్రభుత్వ భూములను, చెరువులు, నాలాలను పరిరక్షించేందుకు ఏర్పడిన హైడ్రా సంస్థను స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కేవీ. ప్రసాద్ రావు, నరేడ్కో ఉపాధ్యక్షుడు సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశధికారి కె. సుభాష్ బాబు, ఉపాధ్యక్షుడు కోటేశ్వర్ రావు, మన్నే రవి, నార్నే శ్రీనివాస్ రావు, నరేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి:-మేయర్ విజయలక్ష్మీ



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శేరిలింగంపల్లి జోన్ లో జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి గురువారం జోన్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, డీసీ మోహన్ రెడ్డిలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి జోన్ పరిధిలో గల శేరిలింగంపల్లి, చందానగర్ జంట సర్కిళ్ల పరిధిలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఆయా డివిజన్ల లో గంగారం పెద్ద చెరువు గురునాధం చెరువులో గతంలో ఏర్పాటు చేసిన నిమజ్జన కొలనులను పరిశీలించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా కోలనులను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.చెరువుల సుందరీకరణ కు రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తున్నదని తెలిపారు. అదేవిధంగా మరిన్నీ చెరువుల సుందరీకరణ కు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ముందుకు రావాలని సూచించారు. మేయర్ వెంట కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ ,మంజుల రఘునాథ్ రెడ్డి, , ఏసీపీ నాగిరెడ్డి , వైద్యాధికారి రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 29:తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామస్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమానికి 25వేల రూపాయలు విరాళం అందించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఇట్టి రూపాయలను యాదవ సంగం సోదరులకు ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డీసీఎంఎస్ మరియు సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, అక్కినపల్లి నరేష్ , వీరబోయిన రాముల యాదవ్ , వీరబోయిన గంగరాజు యాదవ్, పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. గురువారం శేరిలింగంపల్లి మండల పరిధిలోని కొండాపూర్,గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హాఫీజ్ పెట్, చందానగర్ ,భారతి నగర్(పార్ట్) డివిజన్లకు సంబంధించి కల్యాణ లక్ష్మి ,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 520 మంది లబ్ధిదారులకు రూ.5కోట్ల 20 లక్షల 60 వేల 320 ఆర్థిక సహాయాన్ని మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ ,మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ .. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. నిరుపేదల ఆడ బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ దిలీప్, ఆర్ ఐ రాంబాబు ,మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణ, నేరాల పట్ల యువతలో అవగాహన: మాదాపూర్ డీసీపీ వినీత్




నమస్తే హైదరాబాద్, శేర్లింగంపల్లి న్యూస్ : డ్రగ్స్ నియంత్రణ, నేరాల పట్ల యువతలో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మాదాపూర్ జోన్ డీసీపీ వినీత్ జీ అన్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ను గురువారం ఆయన చందానగర్లోని పీజేఆర్ స్టేడియంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... డ్రగ్స్ నియంత్రణతో పాటు నేరాల పట్ల అవగాహన కల్పించేందుకు సైబరాబాద్ సీపీ ఆదేశాల మేరకు ఆయన జోన్లలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతకు పలు క్రీడా పోటీలను నిర్వహిస్తు, వారిలో డ్రగ్స్ నియంత్రణ, నేరాల పట్ల పూర్తి అవగాహనను కల్పిస్తున్నామన్నారు. యువతోనే దేశ భవిష్యత్తు అని, వారిని సన్మార్గంలో ముందుకు నడిపించేలా తల్లిదండ్రులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జోన్ల వారీగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి గచ్చిబౌలి స్టేడియంలో మరోసారి పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలను వెంటనే పోలీసులకు అందజేయాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమం ను విజయవంతం చేయాలి కడియం రామచంద్రయ్య



నాగారం, నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 29) భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ను విజయవంతం చేయాలి అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం ప్రతి రెండు సంవత్సరాలకు రద్దు అయిపోతుంది అని, మళ్ళీ ప్రతి ఒక్కరూ తప్పక సభ్యత్వ నమోదు చేసుకోవాలని అన్నారు.కేంద్రం లో సెప్టెంబర్ ఒకటో తేదీన సభ్యత్వ నమోదు ప్రధాని మోడీ ప్రారంభిస్తారు అని,రాష్ట్రం లో సెప్టెంబర్ మూడో తేదిన మొదలు ప్రారంభించి మండల కేంద్రంలో సెప్టెంబర్ ఐదో తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు అని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం లో నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యదర్శి కూరాకుల వెంకన్న, బిజెపి మండల అధ్యక్షులు మొల్కపురి చిరంజీవి,జిల్లా కార్యవర్గ సభ్యులు దేశగాని నరసయ్య, మండల నాయకులు కుంభం కరుణాకర్, పార్టీ నాయకులు కొమీరెల్లి వెంకన్న, ఎల్లా చారి,కిరణ్,యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలు.



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు సందర్భంగా గురువారం పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్మెంట్ హెడ్మాస్టర్ పిట్టల సోమయ్య . కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు హాజరై హాకీ క్రీడను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆటలు ఆరోగ్యంతో పాటు శరీరక మానసిక వికాసానికి తోడ్పడతాయి. జీవితంలో గెలుపోటములను నేర్పిస్తాయి . వాటిని తట్టుకొని విజయం వైపు పరుగులు తీయడానికి ఎంతో ఉపయోగపడతాయి . ఇవే కాక ఓర్పు సహనం . ఏకగ్రత ఏదైనా సాధించాలని తపన మానసిక ఇవన్నీ ఆటలు వల్లనే అలవడతాయి. ఆటలు ఆడే పిల్లలు చదువులోనే కాక జీవితంలో వచ్చే అన్ని సమస్యలను చక చాక్య %శీ% తో ఎదుర్కోగలరని అనేక అధ్యయనాలు తెలుపుతున్నాయి. అనంతరం రిటేడ్ హెడ్మాస్టర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోని. పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న , పాఠశాల పిటి పిట్టల రవికుమార్, సురజన్ రెడ్డి, జక్కుల గంగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం ,విద్యార్థులు, తదితరులు,పాల్గొన్నారు

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను బాధితులకు అందజేసిన ఎస్ఐ ఏడుకొండలు





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 29: తుంగతుర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తులు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను గురువారం ఎస్ఐ ఏడుకొండలు బాధితులకి అందజేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివిధ గ్రామాలకి చెందిన ఐదుగురు వ్యక్తులు సెల్ ఫోన్లు పోగొట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, సి ఈ ఐ ఆర్ ద్వారా ఫోన్ ట్రేస్ చేసి ఫోన్లను సేకరించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఏడుకొండలు సెల్ ఫోను లు అందజేశారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్ లను వెతికి అందజేసిన పోలీసులకు సదరు వ్యక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘట్కేసర్ లో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణుని ఊరేగింపు



ఘట్కేసర్ ఆగస్టు 29 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ లో, హిందూ జ్ఞాన వేదిక త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి భువనగిరి శాఖ వారి ఆధ్వర్యంలో గద్దెల రాజేశ్వరి భాస్కర్ ముదిరాజ్ త్రైత భక్తుల పిలుపుమేరకు కోలాట నృత్యాలతో, సన్నాయి వాయిజ్యలతో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణుని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, పోచారం మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ బెజంకి హరిప్రసాద్, ఘట్కేసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు, ఏఎస్ఐ మహేందర్, విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు పవన్ చారి మరియు కాంగ్రెస్ నాయకుడు ముల్లి జంగయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడడానికి, త్రైత సిద్ధాంత భగవద్గీత పారాయణం ప్రతి ఒక్కరు చేయాలని హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ కడుపోల మల్లేష్, హనుమంతరావు, భువనగిరి, జనగాం, చేర్యాల, తొర్రూరు, హిందు జ్ఞాన వేదిక కమిటీ సభ్యులు మరియు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు మిస్సింగ్



ఘట్కేసర్ ఆగస్టు 29 (నమస్తే హైద్రాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల పరిధిలోని, చందుపట్ల గూడ గ్రామానికి చెందిన కంభం భాను ప్రకాష్ రెడ్డి (24) మిస్ అయినట్లుగా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడమైనది. వివరాల్లోకెళ్తే భాను ప్రకాష్ రెడ్డి బీటెక్ పూర్తి చేసి రెండు సంవత్సరాలుగా ఇంటి వద్ద ఉంటున్నాడు, రెండు నెలల క్రితం సిటీకి వెళ్లి ఏదైనా జాబ్ చేసుకుంటనని, హాస్టల్లో గాని ఫ్రెండ్ రూములో గాని ఉంటనని చెప్పి ఒక బైక్ లాప్టాప్ తీసుకొని ఇంట్లోంచి వెళ్ళాడు. 25.08.24 తేదీన అర్ధరాత్రి ఒంటిగంటకు భాను ప్రకాష్ రెడ్డి నడుచుకుంటూ ఇంటికి వచ్చినాడు, తల్లిదండ్రులు నడుచుకుంటూ ఎందుకు వచ్చావు లాప్టాప్ మరియు బ్యాగు ఏది అని అడగగా లాప్టాప్ మరియు బండి కుదువ పెట్టినానని, డబ్బులు ఇస్తే తీసుకొని వస్తానని చెప్పాడు. తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వకపోవడంతో భాను ప్రకాష్ ఇంట్లో నుంచి వెళ్లిపోయి ఫోన్ స్విచాఫ్ చేశాడు. నాటి నుంచి తల్లిదండ్రులు తెలిసిన ప్రదేశాల్లో వెతికిన అతని ఆచూకీ తెలియకపోవడంతో ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ నందు అతని తండ్రి భాస్కర్ రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాఠశాల స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించాలి-ఎమ్మెల్యే మందుల సామేల్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 29 :పాఠశాల స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించాలని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో పానుగంటి సుమతీ దేవి స్మారకార్థం దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయులు క్రీడలను ప్రోత్సహించినట్టయితే పలువురు క్రీడాకారులుగా రాణిస్తారని, స్పోర్ట్స్ కోటాలో వారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అందుకు పోలీస్ ఉద్యోగాలలో వెంపటి గ్రామమే ఆదర్శమని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై సైతం దృష్టి సారించాలని రెండు రోజులపాటు జరగనున్న క్రీడల్లో రాణించే విద్యార్థులకు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలియజేశారు.తొలుత జాతీయ జెండా ఎగుర వేశారు. మార్చ్ఫాస్ట్లో విద్యార్థుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. క్రీడలను ప్రారంభించి విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. జాతీయ నాయకుల వేషధారణలో ఉన్న చిన్నారులతో ఫోటో దిగి ఎమ్మెల్యే సందడి చేశారు. అనంతరం మార్చ్ ఫాస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీల్డ్ లు, నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో దాయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి, ఎస్జీఎఫ్ మండల కన్వీనర్ బోయిని లింగయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, దాయం విక్రమ్ రెడ్డి,మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు నల్లు రామచంద్రారెడ్డి, పానుగంటి సుమతీదేవి కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సగ్గం నరసయ్య, మాజీ సర్పంచులు అబ్బ గాని పద్మ సత్యనారాయణ గౌడ్, నాగయ్య, తునికి సాయిలు, సింగిల్ విండో డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, చింతకుంట్ల వెంకన్న, దాసరి శ్రీను, మూరగుండ్ల వీరయ్య, పులు గుజ్జ నరసయ్య, భాష బోయిన వెంకన్న, ఉప్పుల రాంబాబు యాదవ్, ఎనగందుల మల్లేష్ నేత,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..